తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## బాలత్రిపురసుందరీదేవి అలంకారంలో శ్రీచెంగాళమ్మ



సూళ్లూరుపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా శ్రీబాలా త్రిపురసుందరీదేవి అలంకారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చింది. దేవస్థానం ప్రాంగణంలో చండీయాగాన్ని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించారు. యాగానికి చిట్టేటి పెరుమాళ్లు, గోవిందమ్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. అలాగే అమ్మణ్ణికి సారెలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా కోళ్లమిట్ట, రాఘవయ్యపేట, కస్వారెడ్డి పాలెం, రైల్వేగేట ప్రాంతాల నుంచి అమ్మణ్ణికి సారెను సమర్పించారు. బాలాత్రిపురసుందరీదేవి అలంకారానికి ఉభయకర్తలుగా శ్రీసిటీ ఎండి రవి సన్నారెడ్డి, మమత దంపతులు వ్యవహ రించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గుహన్ డ్యాన్స్ అకాడమి గుమ్మిడిపూండి వారిచే నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

## ముత్యమైమెరిసెను మూడోనాడు



తిరుమల, అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:

బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు రాత్రి మలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి ముత్యపు పందిరిపై భక్తులకు దర్శనమిచ్చాడు. వాహనమండపం వద్ద కర్పూర హారతుఅందుకున్న శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ముత్యాలపందిరిని వాహనంగా చేసుకుని మెల్లగా కదులుతూ అభయమిచ్చాడు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ శ్యామలరావు దంపతులు, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి దంపతులు, సివిఎస్ఓ శ్రీధర్ టిటిడి సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమా తదితరులు పాల్గొన్నారు.

### అస్పియా హత్యకేసులో

# దోషులు గుర్తింపు

### -రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



అస్పియా కుటుంబీకులతో మాట్లాడుతున్న హోం మంత్రి వంగలపూడి అనిత,మంత్రులు

పుంగనూరు, అక్టోబరు 6 ప్రభాతవార్త :

పుంగనూరు పట్టణానికి చెంది ఆరేళ్ళ అస్పియాఅంజుంను హత్యచేసిన నిందితులను గుర్తించామని, అప్పులు తీసుకున్నవారే ఇంత దారుణానికి పాల్పడ్డారని ప్రాథమికంగా వెల్లడైందని రాష్ట్ర హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఆమె రాష్ట్ర మంత్రులు రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఫారూక్‌లతో పుంగనూరులో అస్పియా కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిడ్నాప్‌నకు గురై హత్య కావించబడ్డ అస్పియాఅంజుం మరణం వెనుక ప్రధాన వ్యక్తులను అదుపులో తీసుకున్నట్లు వెల్లడించారు. గత ఐదేళ్లలో హత్యాచార నిందితులపై తీసుకున్న చర్యలు శూన్యమని, అస్పియా ఘటన జరిగిన వెంటనే నిందితులను పట్టుకున్నామని కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అస్పియా కుటుంబీకులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అస్పియా అదృశ్యమైన రాత్రి అదే ప్రాంతానికి చెంది అస్పియా తండ్రివద్ద వడ్డీకు డబ్బులు తీసుకున్న ఒక కుటుంబం ఈఘాతుకానికి పాల్పడినట్లు ప్రాథమికంగా వెల్లడైందన్నారు. అస్పియా ఉదంతాన్ని కూడా రాజకీయాలకు వాడుకునేందుకు సిద్దం కావడం సిగ్గుచేటన్నారు. అస్పియా హత్య ఉదంతం లాంటి సంఘటనలు ఇకపై జరగకుండా ఉండేందకు పోలీస్‌యంత్రాంగం అధ్వర్యంలో గట్టి చర్యలకు ప్రభుత్వం సిద్దమౌతోందన్నారు. గత ప్రభుత్వంలో నేరాలను అరికట్టేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతో ఇలాంటి ఘటనలు పునరావృతమౌతునా న్నయన్నారు. అస్పియా హత్య ఉదంతంలో రాష్ట్ర, జిల్లా పోలీస్ యంత్రాంగం తీసుకున్న చర్యలను ఆమె అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు ఏకంగా 12పోలీస్ బృందాలు క్లూస్, డాగ్ టీంలు నిర్వహించిన దర్యాప్తులో నిజానిజాలు వెలుగుచూశాయన్నారు. అస్పియా బంధువులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఇతరులు అందరినీ వేర్వేరు బృందాలు విచారించాయన్నారు. ఫిర్యాదుదారుని కుటుంబంతో ఉన్న సివిల్, క్రిమినల్ కేసుల విషయాలతో పాటూ ఆయన చేస్తున్న వడ్డీ వ్యాపారం విషయాలను సేకరించడంతో అసలు వ్యవహారం బయటపడిందన్నారు. ఈసందర్భంగా హోం మంత్రితో పాటూ మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, ఫారూక్‌లు బాధిత కుటుంబీకులతో మాట్లాడి వారికి ప్రభుత్వం న్యాయం చేస్తుందని, దోషులను శిక్షించడం జరుగుతందని హామీ ఇచా చ్చరు. కార్యక్రమంల జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ మణికంఠచందోళ్, తెలుగుదేశం పుంగనూరు ఇన్‌చార్జి చల్లా బాబులతో పాటూ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### "యోగనరసింహుడిగా"

# మలయప్ప దర్శనం





తిరుమల, అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:

"యోగనరసింహస్వామి" అలంకారంలో అనంతతేజోమూర్తి శ్రీమలయప్పస్వామి ఆదివారం ఉదయం సింహవాహనాన్ని అధిరోహించి భక్తులకు అభయమిచ్చాడు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయ ం శ్రీమలయప్పస్వామి ఆలయ మాఢవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించాడు. తనకోసం వేచివున్న భక్తుల నుండి కర్పూర హారతులందుకున్నారు.





## జిల్లాలో పంచాయితీ రాజ్ డిపిఓ విభాగంలో

# 289 మంది బదిలీ

### జిల్లా పంచాయితీ రాజ్ అధికారిణి సుశీల దేవి



తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 6, ప్రభాతవార్త

జిల్లాలో పంచాయితీ రాజ్ శాఖ జిల్లా పంచాయితీ అధికారి పరిధిలో 2024 సాధారణ బదిలీలలో భాగంగా మొత్తం 289 మంది పంచాయితీ సెక్రటరీలు బదిలీ అయ్యారని జిల్లా పంచాయితీ అధికారిణి సుశీల దేవి ఆదివారం పేర్కొన్నారు. జిల్లాలో పంచాయితీ సెక్రెటరీ గ్రేడ్ వన్ టు ఫోర్ 172 మంది తిరుపతి జిల్లా పరిధిలో 140 మంది, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి తిరుపతి జిల్లాకు 16 మంది, తిరుపతి జిల్లా నుండి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు 16 మంది బదిలో కావడం జరిగిందని, జిల్లా పంచాయితీ అధికారిని సుశీల దేవి పేర్కొన్నారు. అలాగే పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 5 కింద 95 మంది బదిలీ కాగా అందులో 75 మంది తిరుపతి జిల్లా పరిధిలో, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తిరుపతి జిల్లాకు పదిమంది, తిరుపతి జిల్లా నుండి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు పది మంది బదిలీ కావడం జరిగిందని, పంచాయితీ సెక్రటరీ గ్రేడ్ 6 మొత్తం 22 మందికి గాను తిరుపతి జిల్లా పరిధిలో 22 మంది బదిలీలు అయ్యారని తెలుపుతూ, వెరసి మొత్తం తిరుపతి జిల్లాలో 289 మంది పంచాయితీరాజ్ డిపిఓ విభాగం పరిధిలో జరిగాయని తెలిపారు.

# అనుమానాస్పద రీతిలో ఉపాధ్యాయుడు మృతి

### రామకుప్పం గురుకుల పాఠశాలలో సంఘటన !!



రామకుప్పం, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రామకుప్పం పట్టణ శివారులో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. ఇటీవల పాఠశాలకు దసరా సెలవులు ఇవ్వడంతో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వస్థలాలకు వెళ్లారు. కొంత మంది ఇక్కడే ఉన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు యోసఫ్ (55) ఇక్కడే ఉండేవారు. రెండు రోజుల క్రితం శుక్రవారం రాత్రి ఇతను హాస్టల్ గదిలో నిద్రించాడు. అయితే ఇతనికి తరచూ ఫిట్స్ వచ్చేదని ఈ నేపథ్యంలో రాత్రి ఫిట్స్ వచ్చి మృతి చెంది ఉంటాడని పలువురు అనుమానిస్తున్నారు. ఈ గది పక్క ఆదివారం సెక్యూరిటీ గార్డు దుర్వాసన రావడంతో వెళ్లి పరిశీలించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, ఇన్‌చార్జ్ ఎస్సై నరేష్, ఎఎస్సై రెడ్డి శేఖర్‌లు వెళ్లి గదిని తెరచి చూడగా ఉపాధ్యాయుడు మృతి చెంది ఉండడాన్ని గుర్తించారు. ప్రిన్సిపాల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. ఉపాధ్యాయుడు యోసఫ్‌ది కర్నూలు జిల్లా మిడతూరు మండలం. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నట్లు తెలిసింది.

## మోహినీదేవి అలంకారంలో ముత్యాలమ్మ



చిల్లకూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని తూర్పు గ్రామంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి ఆలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా 4వ రోజు శుక్రవారం ఉదయం మూలమూర్తులకు అభిషేకాలు గణపతి పూజ చండీ పారాయణం చండీ హోమం నిర్వహించారు. ఉదయం మూలమూర్తి నిజపాద దర్శనం నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ అమ్మవారు మోహిని దేవి అలంకారంలో నెమలి వాహనలో అర్ధరథంపై కొలువుదిరి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు చెన్నై నగరానికి చెందిన పోలాని తిలక్ కుమార్ వ్యవహరించారు. అదే విధంగా కలవకుండాగ్రామంలో కొండపై వెలసి వున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో 4వ రోజు ఆలయంలో సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమం అనంతరం సాయంత్రం ధైర్యలక్ష్మి అమ్మవారి అలం కారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాలకు గిద్దలూరు చైతన్య జ్యోతి, విజయలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ చైర్మన్ సిద్ధరెడ్డి ఇంద్రసేనా రెడ్డి ఈవో కొమ్మలపూడి నవీన్ కుమార్, కమిటీ సభ్యులు చంద్రారెడ్డి దువ్వూరు సాయి కృష్ణారెడ్డి, చేవూరు శ్రీనివాసులు, బాలు, బాలాజీ, ఉప్పల ప్రభాకర్ ఎల్ల సిరి పుష్పలతలు పాల్గొన్నారు.

## లలిత త్రిపుర సుందరీదేవి అలంకరణలో దక్షిణకాళికాదేవి



శ్రీకాళహస్తి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబికాదేవి స్వామివారి ప్రత్యక్ష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలోని అలంకార మండపంలో అమ్మవారి ఉత్సవమూర్తిని అలంకార గురుకుల్ రాజేష్ సారథ్యంలో అమ్మవారికి విశేష అలంకరణ నిర్వహించి హారతులిచ్చారు. అనంతరం అక్కడ నుంచి ఆలయంలోని పొన్నచెట్టు నీడన ప్రతిష్ఠించి హారతులిచ్చారు. కార్యక్రమంలో ఇఓ చంద్రశేఖర్ ఆజాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, ఆలయాధికారులు, అర్చకులు పాల్గొన్నారు. వేదాం గ్రామంలో వెలసిన దక్షిణకాళికామాత అమ్మవారు లలితత్రిపుర సుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమ్విగా, బజారువీధిలో వెలసిన వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.




# వరుణుని కరుణ కోసం ఎదురుచూపు

### కరువు కోరల్లో నలుగుతున్న జనం



శ్రీకాళహస్తి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కానీ గత కొన్ని సంవత్సరాలుగా రుతుపవనాలలో వర్షం ప్రశ్నార్థకంగా మారింది. బంగాళాఖాతంలో అల్ప పీడనాలతో కూడా ఈ ప్రాంతాల్లో వర్షాలు కురవటం లేదు. కేవలం తమిళనాడులోని కడలూరు వద్ద అల్పపీడనం తీరం దాటితే తప్ప ఈ ప్రాంతాల్లో వర్షాల జాడ కాన రావటం లేదు. ఇక సత్యవేడు నియోజకవర్గంలోని గ్రామాలను తెలుగు గంగ ఆదుకుంటుంది. స్వర్ణముఖి నదిలో ఇసుకాసురుల పుణ్యమా అని నదిమ తల్లికి గర్భశోకం మిగిలింది. భూగర్భ జలాలు అడుగింటి పోతున్నాయి.

**వర్షాభావం: కరువు తాండవం:**

జిల్లాలోని తూర్పు మండలాల్లో అక్టోబర్‌నుంచి డిసెంబర్ వరకు సుమారు 1,000 మి.మీల వర్షపాతం నమోదు కావటం ఆనవాయితి. అయితే ఇటీవల సంవత్సరాల్లో రుతుపవనాల వర్షాలు కరువయ్యాయి. కేవలం బంగాళాఖాతంలో అల్పపీడనంతో వర్షాలు కురవటం చెరువులు కుంటలు నిండుతున్నాయి. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది. ఈ ఏడాది కూడా అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం కన్నా తక్కువనే నమోదైంది. శ్రీకాళహస్తిలో అక్టోబర్ సాధారణ సగటు వర్షపాతం 229.3 మీ.మిలు వారం దాటుతున్నా చినుకు జాడ లేదు. రైతులు బెంగగా ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారు. తెలుగుగంగ నీటిపై ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్న తొట్టంబేడు మండలం సత్యవేడు నియోజకవర్గంలోని మండలాల్లో సాధారణ సగటు వర్షపాతం 232 మిమీలు కాగా స్వల్పంగా వర్షం కురిసింది. దాంతో ఇక ఈ ఏడాది కరువు తప్పదనే చెప్పాలి. ఇక స్వర్ణముఖి నదీ తీరాన గల సుమారు 100 గ్రామాల్లో నదిలో ఒక సారి నీరు పారితే తప్ప బావుల్లో ఊటరాదు. బావులు నిండవు. బోర్లలో భూగర్భజలాలు పెరగవు. దాంతో అన్నదాతలు 'స్వర్ణముఖి పారుతుందా? లేదా? అని ఎదురు చూస్తుంటారు. గత 25సంత్సరాలుగా రుతుపవనాలతో వర్షాలు కురిసి నది పారటంలేదు. దాంతో భూగర్భ జలాలు అడుగింటిపోతున్నాయి. ఒకప్పుడు స్వర్ణముఖి నదీ తీరాన ఉన్న సన్నిధివీధి, దుర్గాంబ కొండ పరిసరాల్లో కేవలం 30అడుగుల లోతులోనే నీరు వచ్చేది. కానీ నేడు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నదీ తీరాన కూడ సుమారు 150 నుంచి 200 అడుగుల లోతు వెళితే తప్ప నీరు లభ్యత లేదు. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది. పట్టణంలో మంచినీటి సరఫరా తెలుగుగంగపై అధారపడి ఉంది. ఇప్పటి వరకు నది పారలేదు. దాంతో బావులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. బోర్లలో నీరు సన్నగా వస్తుంది.

**నార్లు పోసుకొని ఎదురుచూపులు:**

శ్రీకాళహస్తి పరిసరాల్లోని రైతులు నార్లుపోసుకొని నాట్ల కోసం వరుణ దేవుని కరుణ కోసం ఎదురు చూస్తున్నారు. పలువురు రైతులు దుక్కులు దున్నుకొని నార్లు పోసుకోవటానికి మేలైన, నాణ్యమైన విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే నాట్లు పూర్తి కావాల్సి ఉంవి. కానీ వరుణ దేవుని కరుణ లేకపోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. రబీసీజన్లో ఈ ప్రాంతాల్లో సుమారు 32 వేల హెక్టార్లలో వరి సాగు జరుగుతుంది. వరుణుని కరుణ లేకున్నా సత్యవేడు నియోజకవర్గంలోని రైతులు తెలుగుగంగ జలాలతో నార్లు పోసుకొని నాట్లు పనులు ప్రారంభించారు.

**ధరలు దరువు:**

ఓ వైపు వర్షాభావం మరో వైపు ధరల దరువుతో సామాన్యుడు తల్లడిల్లుతున్నాడు. ధరలు సామాన్యుని నడ్డి విరుస్తుంది. ముఖ్యంగా పప్పుల ధరలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. నిత్యం ఉపయోగించే బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి. నూనె ధరలు సల సల కాగుతుంది. ప్రతి ఒక్కరు వాడే పామోలిన్ ఆయిల్ ధరలు విడిగా కిలో రూ.145 చేరింది. పాకెట్టు లీటర్ పాకెట్ రూ.125 దాటింది. సన్ ఫ్లవర్ ధరలు లీటర్ పాకెట్ రూ.140 నుంచి 153 వరకు పెరిగింది. ఇక పచ్చి శెనగపప్పు కిలో రూ.110లు అయ్యింది, పెసల పప్పు కిలో రూ.125 నుంచి 130 వరకు, కందిపప్పు రూ.180 ఉంది. ఇక ఉల్లిపాయలు కిలో రూ.70 కాగా వెల్లులి కిలో రూ.500కు పెరిగింది. సామాన్యుని ఆదాయాలకు మార్కెట్లో ధరలకు పొంతన కుదరటం లేదు.





## హోం మంత్రిని కలసిన లక్ష్మణ(పతి)రాజు

చౌడేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వెంగలపూడి అనిత, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డిలను మండలానికి చెందిన మాదిరాజు లక్ష్మణ(పతి)రాజు కలిశారు. పుంగనూరులోని పరిపాలనా భవనంలో కలసి పుష్పగుచ్ఛాలందించి ఘనంగా సన్మా నించారు. టిటిడి బోర్డు సభ్యత్వం రేసులో వున్న మాదిరాజు లక్ష్మణ(పతి)రాజు మంత్రులను కలవడంతో ప్రాధాన్యత సంచరించుకొంది.

## బావిలో పడి వృద్ధుడు మృతి

పాలసముద్రం, అక్టోబర్ 6 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలం శ్రీకావేరిరాజపురం కట్టకింద ఇండ్లు గ్రామంకు చెందిన పెరుమాళ్‌రెడ్డి(88) ఆదివారం అదుపుతప్పి వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. వివరాలిలా వున్నాయి. పెరుమాళ్‌రెడ్డి ఇంటి నుండి శనివారం సాయంత్రం వెళ్ళి తిరిగి రాలేదు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజాము కుటుంబసభ్యులు వెతుకులాట ప్రారంభించారు. సమీపంలోని వ్యవసాయ బావిలో ఓ మృతదేహం వుందని స్థానికులు తెలపడంతో కుటుంబసభ్యులు అక్కడికి వెళ్ళి చూస్తే బావిలో పడి పెరుమాళ్‌రెడ్డి మృతి చెందడం గుర్తించారు. బావిలో పడినపుడు పెరుమాళ్‌రెడ్డి అదుపు తప్పి బావిలో పడ్డారని, బావి మోటరుకు కట్టి వున్న తాడును పట్టుకుని పైకి రావడానికి ప్రయత్నించాడని అయితే కుదరకపోవడంతో అలాగే బావిలో పడి మృతి చెందాడని తెలుస్తోంది.

## రేపు పోలీసు గ్రీవెన్స్‌డే

చిత్తూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడానికి సోమవారం ఉదయం 10.30 గటల నుండి జిల్లా పాత పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ మణికంఠ చందోలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను విన్నవించుకుంటే వాటిని పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

చిత్తూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త:

ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం కలెక్టరేట్‌లోని నూతన సమావేశ హాలులో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరు తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిల్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.

## మద్యం దుకాణాలకు ఆన్‌లైన్..ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు

– ఎక్సైజ్ సిఐ నాగరాజ – ఈనెల 9వతేది వరకు టెండర్ దరఖాస్తులు స్వీకరణ !!



కుప్పం, అక్టోబర్ 6 ప్రభాతవార్త కుప్పం ఎక్సైజ్ శాఖ పరిధిలో ప్రైవేట్ మద్యం దుకాణాలకు సంబంధించి ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ సిఐ నాగరాజ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మద్యం పాలసీలో భాగంగా కుప్పం నియోజకవర్గానికి 10 ప్రైవేట్ మద్యం షాపుల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయన్నారు. కుప్పం మున్సి పాలిటీ 5, రామకుప్పం మండలం 2, శాంతిపురం మండలం 2, గుడుపల్లె మండలంకు 1షాపు వంతున ఏర్పాటుకానున్నాయన్నారు. కుప్పం, శాంతిపురం, రామకుప్పం మండలాల్లో ఒక్కో షాపుకు 65లక్షలు, గుడుపల్లె మండలంలో 1షాపుకు 55లక్షల వంతున ఏడాదికి లైసెన్సు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. టెండర్ దరఖాస్తుల సమయంలో రూ 2లక్షలు నగదు కట్టాలని ఇది తిరిగి మరలా చెల్లించడం జరగదన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా వేసుకోవచ్చన్నారు. ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డులు జతపరచాలన్నారు. ఈనెల 9వతేది వరకు కుప్పం ఎక్సైజ్ కార్యాలయంలో టెండర్ దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 11న చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ షాపులకు సంబంధించి లక్కీడ్రా నిర్వహిస్తారన్నారు. 12వతేది నుంచి ప్రైవేట్ మద్యం దుకాణాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఔత్సాహిక వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎక్సైజ్ ఎస్సై మోహన్‌బాబు పాల్గొన్నారు.

## బిఆర్‌డి ఆస్పత్రిచే చింతమాకులపల్లిలో ఉచిత వైద్య శిబిరం

వి.కోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త

మండలంలోని చింతమాకులపల్లిలో ఆదివారం కుప్పం బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ డైరెక్టర్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, సీనియర్ గైనకాలజిస్ట్ డా॥ హరిత మండవ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 400 మంది హాజరు కాగా వారికి ఉచితంగా మందులు, మాత్రలు ఉచితంగా పంపిణీ చేశారు. 70మందిని మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో డా॥ దేవేంద్ర, మండల టిడిపి అధ్యక్షుడు రంగనాథ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాంబాబు, మాజీ సర్పంచ్ సతీష్‌బాబు, బంగారుబాబు, ఓబుల్‌రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ గంగాపురమ్మకు ప్రత్యేక పూజలు హోమాలు

సదుం, అక్టోబరు 6 ప్రభాతవార్త



మండల పరిధిలో జరుగుతున్న దసరా ఉత్సవాలలో భాగంగా ఆదివారం పలు అమ్మవారి ఆలయాలలో వివిధ రకాలైన పూజలు నిర్వహించారు. సదుం వార ణాసివారివీధిలోని సదుమమ్మకు మహాలక్ష్మి అవతా రంలో ఆలయంలో ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి పూజలు చేశారు. సాయంత్రం మహిళలు కుంకుమాభిషేకం నిర్వహించారు. సదుంలోని రాజుల సంఘం ఆద్వర్యంలో ఈ పూజలు జరిపించారు. కార్యక్రమంలో భక్తులకుతీర్థ ప్రసాదాలు వినియోగించారు. అదేవిధంగా బూరగ ˆమంద శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆంజనేయస్వామికి తమలపాకులతో ఆకుపూజ నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నదానం ఏర్పాటు చేశారు. పచ్చారుమాకులపల్లె గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగపురమ్మకు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రెడ్డెప్పరెడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక హోమాలు చేసి దూప దీప నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు. అదేవిధంగా జాంద్రపేటలోని శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారికి గాజులతో మహాలక్ష్మి అలంకరణచేసి దర్శనం ఇచ్చారు. కార్యక్రమాల్లో కుమార స్వామిరాజు, శంకరరాజు, సహదేవయ్య,సుబ్రమణ్యం, నాగరాజ రమేష్,ప్రభా ˆరరెడ్డి, వెంకటరెడ్డి ,జక్కల రవి తదితరులు పాల్గొన్నారు.

## తోటి వ్యక్తికి సాయం అందించిన స్నేహితులు

సదుం, అక్టోబరు 6 ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతున్న తోటి స్నేహితుడికి అతని స్నేహితులు అపన్న హస్తం అందించి ఆదుకున్న సంఘటన ఆదివారం జరిగింది. సదుం గ్రామం బలిజవీధికి చెందిన మునిరాజ ఇటీవల అనారోగ్యానికి గురైనాడు. వైద్యశాలలో చూపిస్తే కిడ్నీలు దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. పేద వాడైన మునిరాజుకు ప్రస్తుతం చాలా ఇబ్బందులో ఉన్న విషయం తెలుసుకున్న 1993–94వ సంవత్సరపు పదవ తరగతి బ్యాచ్ అతని తోటి స్నేహితులు తలా కొంచెం వేసుకుని రూ.44500లను అతనికి అందజేశారు. ఆదివారం అతని ఇంటికి వెళ్లి నగదుతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో అతని స్నేహితులు నాగేశ్వారెడ్డి, హేమలత, సిలార్, గిరీష్,అబీద్‌లు పాల్గొన్నారు.

## రొంపిచెర్లలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రొంపిచెర్ల,అక్టోబరు 6 ప్రభాతవార్త



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 1991 వ సంవ త్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. స్థానిక నాగిరెడ్డి ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు అందరు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ 1991 వ సంవత్సరపు బ్యాచ్‌లో ఎవరికైనా ఇబ్బందులు కలిగితే గ్రూపు సభ్యులకు తెలియజేస్తే తగిన విదంగా ఆదుకుంటామని చెప్పారు. కార్యక్రమానికి జబర్దస్త్ ఆర్టిస్టులు వినోదిని,కార్తీక్,రమేష్‌లు హాజరై హాస్య ప్రదర్శన నిర్వహించారు.

## కాణిపాకం సన్నిధిలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి

కాణిపాకం,అక్టోబర్ 6 ప్రభాతవార్త:



అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ కుమార్ గుప్తా ఆదివారం కుటుంబసమేతంగా కాణిపా కం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకు న్నా రు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సురేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాం జనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మకు ముక్కు పుడక బహూకరణ

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 6 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మకు దాత ముక్కు పుడకను బహూకరించారు. బెంగళూరుకు చెందిన దాత వెంకటరత్నం రూ. 50వేలు విలువ చేయు ముక్కు పుడకను అమ్మవారికి అందించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ అన్నపూర్ణాదేవీగా అవతరించిన గంగమ్మకు అలంకరించారు. అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ముస్లీం సామాజికాభివృద్ధికి కలసికట్టుగా పోరాడుదాం

– అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ
– ముస్లీం ఐక్యవేదిక పిలుపు



చిత్తూరురూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త: అన్నిరంగాల్లో ముస్లీంలు అభివృద్ధి చెందాలంటే ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం వుందని ముస్లీం ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఐక్యవేదిక ఆద్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగరంలోని ఉర్దూషాదిఖానాలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు జాఫర్‌పులి మాట్లాడుతూ ముక్కలుగా వున్న ముస్లీం సమాజాన్ని ఒక్కటి చేస్తూ రాజకీయ పార్టీలకు, జమాతులకు అతీతంగా ఐక్యవేదిక అతీతంగా పనిచేస్తుందనీ, రాజ్యాంగ హక్కుల సాధన, సంక్షేమంలో సమానత్వం, రాజ్యాధికారం, ముస్లీం సామాజికవర్గ అవసరాలు తదితర అంశాలపై కలసికట్టుగా పోరాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి ఖలీల్ సయ్యద్, సెక్రటరీ సయ్యద్ నూర్, ఉపాధ్యక్షుడు రషీద్, జిల్లా కార్యదర్శి ఇనాయతుల్లా, తిరుపతి జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వేదమాత అలంకరణలో శ్రీచౌడేశ్వరీదేవి

పుంగనూరు, అక్టోబరు 6 ప్రభాతవార్త :



మండలంలోని చదళ్ళలో వెలసిన శ్రీసప్తమాతృక సమేత శ్రీచౌడేశ్వరీదేవి నవరాత్రి ఉత్సవాలలో ఆదివారం మూలవిరాట్‌నకు శ్రీగాయత్రీమాత అలంకరణ నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఎన్.వేణుగోపాల్‌రెడ్డి, శిరీష దంపతుల అధ్వర్యంలో ఈమేరకు హోమపూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాలతో పాటూ ఆదివారం ఉదయం నుంచి ఎన్వీఆర్ క్రికెట్ కప్‌పోటీలు జోరుగా సాగాయి. సాయంత్రం జరిగిన వినోద కార్యక్రమాలలో జబర్దస్త్ వినోదిని తదితరుల హాస్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## భారత్, హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ సేవలు కావాలి

పాకాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మరిన్న నూతన గ్యాస్ ఏజెన్సీల ద్వారా వంట గ్యాస్ సేవలు అందించాలని బిజేపి నాయకులు కోరుతున్నారు. పాకాల పట్టణ పరిధి నానాటికి వేగంగా పెరగడమే కాకుండా ఇక్కడ స్థానిక హోటల్స్, పానీపూరి బండి, టీ షాప్, చికెన్ పకోడా షాపులలో ఇలా ప్రతి చోటా వంట గ్యాస్ వినియోగం విపరీతంగా పెరిగిపోయిన కారణంగా గృహ అవసరాలకు తగిన విధంగా గ్యాస్ సిలిండర్లు అందుబాటులో లేకపోవడం వలన ప్రతి నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది ఇలా ఉంటే త్వరలో పాకాల రైల్వే జంక్షన్ ద్వారా రైల్వే డిపో యార్డు నిర్మాణం, 350 కాపురాలతో కూడిన స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ దిశగా కేంద్రం అడుగులు వేస్తోంన్న విషయం ప్రజలకు తెలిసిందే. అందువల్ల భవిష్యత్ రైల్వే సిబ్బందికి పాకాల, చుట్టు పక్కల పల్లెల ప్రజల అవసరాల దృష్టిలో ఉంచుకోవటమే కాకుండా ఈ నెల దీపావళి పండుగ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన తరుణంలో కేంద్ర పెట్రోలియం సహజ వాయువుల శాఖ అధికారులు వెంటనే స్పందించి పాకాల పట్టణంలో మరో రెండు నూతన ఏజెన్సీలకు అనుమతించి ఈ ప్రాంతాల ప్రజలకు హెచ్‌పి, భారత్ లాంటి గ్యాస్ కంపెనీ సేవలు అందుబాటులోకి తీసుకొని వచ్చి వాటి ద్వారా మెరుగైన సిలిండర్, ప్రతి ఇంటికి నూతన గ్యాస్ పైప్ లైన్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. కేంద్ర పెట్రోలియం మినిస్టర్ హరిదీప్ సింగ్‌ని త్వరలో కలిసి పాకాల ప్రజల సౌకర్యార్థం, ఈ సమస్యను మేము నేరుగా వివరిస్తామని బిజేపి చంద్రగిరి అసెంబ్లీ ఇన్చార్జి మేడసాని పురుషోత్తం నాయుడు, బిజేపి జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు కొడగంటి నరేంద్రబాబు ఈ సందర్భంగా తెలిపారు.

## ఎన్‌టిఆర్ సుజల స్రవంతి ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

పాకాల, అక్టోబర్ 6, ప్రభాతవార్త

పాకాల మండల కేంద్రంలోని ధర్మరాజుల గుడి వీధిలో ట్రెజరీకి ఆనుకొని ఉన్న బ్రిటిష్ కాలం నాటి ఓవర్ హెడ్ ట్యాంక్, బోర్లు చాలా కాలం నుంచి నిరుపయోగంగా వున్నాయి. ఈ బోర్లను ప్రభుత్వం వినియోగంలోకి తెచ్చి పాకాల పట్టణ ప్రజలకు ఎన్టీఆర్ సుజల స్రవంతి ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేసి తమకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని ప్రజలు పెద్ద ఎత్తున కోరుతున్నారు. బోర్ వేసి చాలా కాలం గడిచిన అధికారులు ఈ దిశగా దృష్టి సారించకపోవడం బాధాకరమని, మంచినీటి కోసం ప్రతినిత్యం బయట నుంచి తీసుకుని వచ్చే మిని వ్యాన్ పైన తాము ఆధారపడాల్సి వస్తున్నదని స్థానిక ప్రజలు అంటున్నారు. తమకు అందుబాటులో ఉన్న ఈ బోర్ల ద్వారా వెంటనే ఎన్టీఆర్ సుజల స్రవంతి ఇంటింటికి మంచినీటి కార్యాక్రమం మొదలుపెట్టి పట్టణ ప్రజల దాహార్తి తీరుస్తారని ప్రజలు కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యను ఎన్‌డిఏ ప్రభుత్వ పెద్దలు వెంటనే గుర్తించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## మెడిప్లస్ బ్లడ్ బ్యాంక్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే సునీల్ కుమార్



గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త

మెడిప్లస్ బ్లడ్ బ్యాంక్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన మెడిప్లస్ బ్లడ్ బ్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు ప్రజలకు, చుట్టుపక్కల వారికి ఇదొక వరం, అత్యధిక టెక్నాలజీతో గూడూరులో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పేదలకు అందుబాటులో ఉండేలా ఈ యాజమాన్యం వారు సహకరిస్తారన్నారు. అందువల్ల పేదలు ఎవరైనా బ్లడ్ కావాలంటే ఇక్కడకి వచ్చి తీసుకోవచ్చు, బాడీలో ప్లేట్ లెట్స్ లెవెల్ తగ్గి పోవడం వల్ల చాలా మంది చాలా రకాలుగా బాధలు పడుతున్నారు. గతంలో కరోనా టైంలో కూడా మనం చూశాం. నెల్లూరు కెళ్లడం లాంటివి చేశారు. కానీ ఇపుడు మన గూడూరులోనే వాటిని అందిస్తారు. ఈ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన యాజమాన్యం మల్లికార్జున్ రెడ్డి, జగన్, సురేష్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో పేదలు వస్తే వారికి ఉచితంగా బ్లడ్ అందించాలని కోరుతున్నారు. ఈ సంస్థ బాగా అభివృద్ధి చెంది పేదలకు సహాయ పడాలని కోరారు.

## ఇలా ఉంటే అంటువ్యాధులు వ్యాపించవా..!

డక్కిలి, అక్టోబరు 6 ప్రభాతవార్త:



మండల కేంద్రమైన డక్కిలిలో ఎక్కడ చూసినా చెత్త పేరుకునిపోయి ఉన్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ప్రజలు నిత్యం సంచరించే ప్రదేశాలలో చెత్త పేరుకుపోయినట్లు వారు తెలిపారు.అంతేగాక కమ్మపల్లి రోడ్డు సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో చెత్త టన్నుల కొద్ది పేరుకుని ఉండడం వల్ల పరిసరాలలో దుర్గంధం వస్తున్నట్లు అక్కడ నివశించే వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ పరిధిలో చెత్తను తొలగించేందుకు గ్రీన్‌అంబాసిడర్లు పనిచేస్తున్నా చెత్త పేరుకుని పోవడమేమిటని మండల కేంద్ర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పంచాయితీ పాలన సక్రమంగా లేకపోవడం వల్ల ఇలా ఉందని పలు వర్గాలకు చెందిన ప్రజలు చెబుతున్నారు.చెత్త పేరుకునిపోవడం వల్ల అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని వాపోయారు. ఇకనైనా డక్కిలి గ్రామ పంచాయితీలో పేరుకునిపోయి ఉన్న చెత్తను తొలగించేందుకు పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## చెస్ పోటీల విజేత శ్రీహరిని అభినందించిన సిఐ

వెంకటగిరి, అక్టోబర్ 6 ప్రభాతవార్త



నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి జేఎన్టీయూ యూనివర్శిటీ కళాశాలల చెస్ పోటీల్లో వెంకటగిరికి చెందిన విజయ్ చెస్ అకాడమి విద్యార్థి రాచకొండ శ్రీహరిని వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవి రమణ అభినందించారు. వెంకటగిరి నివాసిగా ఈ ఘనతలు సాధించాలని రాచకొండ శ్రీహరిని శాలువాతో సత్కరించారు. స్వతహాగా చెస్ క్రీడాకారుడైన సిఐ ఏవి రమణ రాచకొండ శ్రీహరిని ప్రోత్సహిస్తూ కాసేపు తనతో చదరంగం ఆడారు. రాచకొండ శ్రీహరి 5 రౌండ్లకుగాను 4 రౌండ్స్‌లో గెలిచి 9వ స్థానంలో నిలిచాడు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ అన్ని యూనివర్శిటీస్‌కి చెందిన చెస్ క్రీడాకారులు దాదాపు 136 మంది పాల్గొన్నారు.

## కాల గంధమ్మ పూజల్లో పాల్గొన్న వైసిపి నాయకులు

బాలాయపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని కాలగంద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కాలగందమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన పొంగళ్ళు కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కార్తిక్ రెడ్డి నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. నాయకులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు. దాతలు, గ్రామస్తుల సహకారంతో ఈ దేవాలయం నిర్మాణం అయినది. గ్రామస్తులు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. నూతన ఆలయాన్ని పరిమళ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ముందుగా గోమాతకు పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

గూడూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ గూడూరు వైజిపి అండ్ టౌన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా డిఎన్ఆర్ కమ్యూనిటీ హాల్ ముందు పేదలకు బిపి షుగర్ టెస్ట్‌లు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాయి ల్యాబ్ అధినేత లయన్ సభ్యులు మురళీకృష్ణ, అనుభవం కలిగిన ఝాన్సీ నర్స్, క్లబ్ ప్రెసిడెంట్ పివి మనోజ్ కుమార్ సీనియర్ సభ్యులు ఆర్వి రావు, మురళి రాజు, ఎస్ఎల్ఎన్ స్వామి ఈ కార్యక్రమానికి దాత బండ్ల వాణి, ప్రభావతి, ఇతర సభ్యులు పాల్గొన్నారు. సుమారు 100 మందికి ఉచితంగా బీపి షుగర్ టెస్ట్‌లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి ల్యాబ్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ చెక్ అప్‌లు చేయడం వాటి పట్ల వాళ్లకి అవగాహన తెలియజేయడం లయన్స్ క్లబ్ చేస్తున్నటువంటి ఈ మంచి కార్యక్రమం కంటిన్యూ చేయాలని కోరారు. పాస్ట్ ప్రెసిడెంట్ మురళి, రాజు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ గూడూరు వైజిపి ప్రతినెల చేస్తున్నటువంట్లి పేదలకు చాలా ఉపయోగకరంగా ఉందని తెలిపారు.

## చాముండేశ్వరిదేవికి శ్రీమహాలక్ష్మి అలంకారం

కోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త



కోట మండలం గూడలి గ్రామంలోని రామలింగ చాముండేశ్వరిదేవి ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాలుగోరోజు ఆదివారం భక్తులకు శ్రీమహాలక్ష్మిదేవి అలంకారంలో చాముండేశ్వరిదేవి దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. నిత్యం సాయంత్రం వేళ మహానివేదన, పంచ హారతులు, చతుర్వేద స్వస్తి నిర్వహిస్తున్నారు. భక్తులకు సకల ఏర్పాట్లను ఆలయ ధర్మకర్త ఆశిం శ్రీనివాసులు పర్యవేక్షిస్తున్నారు.

## రైతులకు న్యాయం జరగకపోతే గ్రామసభ బహిష్కరిస్తాం

కోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త

కోట మండలం కొత్తపట్నం పంచాయతీలో సిబిఐసి భూములు విషయంలో రైతులకు నష్ట పరిహారం విషయంలో న్యాయం జరగకపోతే కొతపట్నంలో జరిగే గ్రామసభను బహిష్కరిస్తామని సర్పంచ్ తిరుపాలయ్య, ఉప సర్పంచ్ ఉప్పల ప్రసాద్ గౌడ్ స్పష్టం చేశారు. వారు ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ 2007 నుంచి భూములకు ఎలాంటి చట్టబద్ధత కల్పించలేదన్నారు. లబ్ధిదారులు ఎన్నో సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములను ఆన్‌లైన్‌లో చూపించలేకపోవడం రైతులకు శాపంగా మారిందన్నారు. డికెటి పట్టాలను రెగ్యులర్ చేసి నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. అప్పటి సబ్ కలెక్టర్ గోపాలకృష్ణా పట్టా భూములకు రూ.21.75 లక్షలు, డికెటి భూములకు ఎకరాకు రూ.15 లక్షలు ఇస్తామని చెప్పారని గుర్తు చేశారు. రైతుల భూముల్లో ప్రస్తుతం వేరుశనగ పంటను మూడు క్రాప్‌లు వేసుకొని ఏడాదికి రూ.2 లక్షల మేరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. 2021 నుంచి ఇప్పటి వరకు పరిహారం విషయమై రైతులతో పూర్తిస్థాయిలో అధికారులు చర్చించలేదన్నారు. రైతులకు న్యాయం జరగకపోతే ఇక్కడ పరిశ్రమలను ఏర్పాటు చేయనివ్వబోమని వారు స్పష్టం చేశారు.

## నేడు కొత్తపట్నంలో గ్రామసభ

కోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త

కోట మండలం కొత్తపట్నం గ్రామ పంచాయతీలో సోమవారం సిబిఐసి భూములపై గ్రామసభ నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కె.జయజయరావు తెలిపారు. గ్రామసభలో సిబిఐసి భూముల విషయమై రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు.

## గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాప్‌లు

పట్టించుకోని ఎక్సైజ్ పోలీసులు

దొరవారిసత్రం, అక్టోబరు 6 ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో బెల్టుషాపులను నిర్మూలించాలన్న ధృడసంకల్పంతో పని చేస్తుంటే దొరవారిసత్రం మండలంలో ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణలోపం,నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయాలకు తూట్లుపడుతున్నాయి. ఈక్రమంలో మండలంలోని ఏకొల్లు,ఆనేపూడి, శ్రీధన మల్లి, కల్లూరు,తొగరాముడి,మీజూరు,ఉచ్చూరు,వెదురుపట్టు,వేణుంబాక,తదితర గ్రామాల్లో కొంతమంది అక్రమార్కులు బెల్టుషాపులను విచ్చలవిడిగా నిర్వహిస్తున్నా ఎక్సైజ్ పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామీణ మహిళలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించడం వల్ల యువత ఎక్కువగా మద్యానికి బానిసలవుతున్నారని ప్రజలు వాపోతున్నారు.గ్రామాల్లో బెల్టుషాపులను నిర్మూలించాలని మహిళలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిరసనలు తెలిపినా అధికారులు పట్టించుకొన్న దాఖలాలు కనిపించలేదన్నారు. బెల్టుషాపుల్లో ఎమ్ఆర్పి ధరలకన్నా ఒక బాటిల్‌పై 50రూపాయల వరకు అధనంగా మందుబాబుల నుండి వసూళ్ళు చేస్తున్నట్లు మద్యంప్రియులు వాపోతున్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించడం వల్ల ఎన్నోకుటుంబాలు మద్యానికి బానిసై వీధినపడితున్నట్లు బాధిత మహిళలు తమగోడు వెల్లబుచ్చుతున్నారు.మరికొన్ని గ్రామాల్లో మద్యంసేవించి మహిళలపై అత్యాచారానికి పాల్పడిన సంఘటనలు కూడా జరుగుతున్నాయి.ఇప్పటికైనా ఎక్సైజ్ జిల్లా ఉన్నాతాధికారులు స్పందించి గ్రామాల్లో బెల్టుషాపులను నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలని పలుగ్రామాల మహిళలు కోరుతున్నారు.

## 8న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ సమావేశాన్ని జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ పిలుపు

గూడూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త



గూడూరు పట్టణంలో ఈ నెల 8వ తేది మంగళవారం నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్, వ్యవసాయ కార్మికులను కోరారు. గూడూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ నాయకులు మీడియా సమావేశం నిర్వహించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో అనేక భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని అదే విధంగా ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో తీర్మానించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గూడూరులో జరిగే సెంట్రల్ బాడీ సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. అందువల్ల రైతులు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జనరల్ బాడీ సమావేశంలో వారి అభిప్రాయాలను వ్యక్తం చేయాలని కోరారు.

## ఇసుక అక్రమ రవాణాకు ఫారెస్ట్ అధికారులు అడ్డుకట్ట

– చేతులు ఎత్తివేసిన రెవెన్యూ, పోలీసు అధికారులు

పాలసముద్రం, అక్టోబర్ 6 ప్రభాతవార్త:



పాలసముద్రం మండలం నుండి తమిళనాడు రాష్ట్రానికి ఇసుక అక్రమ రవా ణా యధేచ్ఛగా జరుగుతుండటం, వీటిని అడ్డుకోవడానికి ఇటు రెవెన్యూ అటు పోలీసు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలు ఇవ్వకపోవడంతో ఫారెస్ట్ అధికా రులు రంగంలోకి దిగారు. పాలసముద్రం మండలం నుండి తమిళనాడు రాష్ట్రానికి ఇసుక, మట్టి తదితరాలు అక్రమంగా తరలించాలంటే వనదుర్గాపురం గ్రామ పరిధిలోని ఫారెస్ట్ గుండా వాహనాలు వెళ్ళాల్సి వుంటుంది. ఈ క్రమంలో ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ కాలువల వెంబడి గుంతలు కొట్టి వాహనాలు వెళ్ళకుండా చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఫారెస్ట్ రేంజర్ థామస్‌కుమార్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది వనదుర్గాపురం గ్రామం నుండి ఫారెస్ట్ మీదుగా తమిళనాడుకు అక్రమంగా ట్రాక్టర్లు, టిప్పర్లు, లారీలు వెళ్ళకుండా గుంతలు కొట్టారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ థామస్‌కుమార్ మాట్లాడుతూ వనదుర్గాపురం గ్రామం నుండి ఫారెస్ట్ మీదుగా ప్రతి రోజు అర్ధరాత్రి ట్రాక్టర్లతో ఇసుక, మట్టి అక్రమంగా తమిళనాడుకు తరలి వెళ్తున్నట్లు గుర్తించడం జరిగిందని, ఈ మేరకు ఇటు వైపు వాహనాలు వెళ్ళకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణాకు ఈ మార్గం వినియోగిస్తే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

### ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట వినని నాయకులు

జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నీతి, నిజాయితీ అంటూ చెప్తున్న మాటలు జిడినెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు రుచించడం లేదు. నిజాయితీగా వుండాలని నాయకులతో చెప్తున్నప్పటికీ కొంతమంది అక్రమ మార్గంలో సంపాదించడానికి పూనుకుంటున్నారు. ఈ పరిస్థితుల్లో తమిళనాడు రాష్ట్రానికి వనదుర్గాపురం నుండి ఫారెస్ట్ మీదుగా అక్రమ ఇసుక, మట్టి రవాణాకు అడ్డుకట్ట వేయడానికి వనదుర్గాపురం గ్రామ పరిసరాల్లో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేయాల్సివుంది. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అధికారులతో చర్చించి ఈ మేరకు చెక్‌పోస్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటే ఈ మార్గం ద్వారాఇసుకఅక్రమరవాణాఅడ్డుకట్టవేయడానికిఅవకాశాలుఎక్కువగావున్నాయనిస్థానికులుపేర్కొంటున్నారు.

## దుర్యోధన వధతో ముగిసిన మహాభారతం

సదుం, అక్టోబరు 6 ప్రభాతవార్త

సదుం పంచాయతీ భట్టువారిపల్లె వద్ద జరుగుతున్న మహాభారతం ఆదివారం దుర్యోదన వదతో పరిసమాప్తమైంది. పెద్దిరెడ్డి భాస్కరరెడ్డి ట్రస్టు ఆద్వర్యంలో గత 18రోజులుగా మహాభారతం నిర్వహించారు. హరికథకురాలు జ్యోత్న ఆద్వర్యంలో పగలు కథను వినిపించారు. రాత్రి పీలేరు వెంకటేశ్వరనాట్య కళా మండలిచే నాటకాలు ప్రదర్శించారు. ఈసందర్భంగా ఆదివారం మధ్యాహ్నం హరికథ ముగిసిన వెంటనే పాండవుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్యోదన వద ఘట్ట వేదిక వద్దకు తీసుకు వచ్చారు. అక్కడ భీముడి వేషదారి, దుర్యోదన వేషదారిలు కొది ్సేపు పద్యాలు పాడి

## శ్రీకంభాదేవి అలంకారంలో మరగదాంబిగా



కాణిపాకం, అక్టోబర్ 6 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు ఆదివారం మరగదాంబిగా అమ్మవారు శ్రీకంభాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈమేరకు శ్రీమణికంఠేశ్వ రాలయంలో ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేదపండితుల మంత్రోచ్చారణ నడుమ స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి దూపదీప నైవేద్యాలను సమర్పించారు. అలాగే అమ్మవారి ఉత్సవమూర్తులకు శ్రీకంభాదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించి మొకు ్కలు తీర్చుకున్నారు. అలాగే సాయంత్రం సామూహిక కుంకుమార్చన, రాత్రి అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, ఉభయదారులు, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## భిక్షాందేహీ కృపావలంనబకరీ మాతా అన్నపూర్ణేశ్వరీ...!!

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 6 ప్రభాతవార్త



ప్రాణకోటి అన్న ప్రసాదాయినీ తల్లీ అన్నపూర్ణాదేవీ అంటూ భక్తులు అమ్మవారిని దర్శించుకొన్నారు. శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా 3వ రోజైన ఆదివారం అమ్మవారు అన్నపూర్ణాదేవిగా అవతారమెత్తారు. ఉదయాన్నే వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో విశేషాభిషేకం, అలంకరణ గావించారు. బెంగళూరుకు చెందిన హనుమంతగౌడ, ఆనందమ్మ, మారుతిరెడ్డి, అనూరాధా, నరసింహమూర్తి, సరస్వతి, బసవరాజ్, వేద, కడప రామాపురం చంద్రశేఖర్‌రెడ్డి, దుర్గ, మదనపల్లి రామిరెడ్డి, ప్రగతి, చౌడేపల్లి నాగేశ్వరరావు, వెంకట్రమణమ్మ, కడియాల అంజన్‌కుమార్, శిరీషా, పుంగనూరు రామనాథ్, నాగేళ్ళ దినేష్, రెడ్డిరాధ, విజయవాణి సంస్థల అధినేతలు ఉభయదారులుగా వ్యవహరించారు. వారిచే ఆలయ ప్రాంగణంలో హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఇఓ, ఉప కమీషనర్ ఏకాంబరం, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది సేవలందించారు.

## అన్నపూర్ణ దేవి అలంకరణలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ



చంద్రగిరి, అక్టోబర్ 6 ప్రభాతవార్త: అన్నపూర్ణ దేవి అలంకరణలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు నంది వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలను దేవాదాయ ధర్మాధాయశాఖ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ఆదివారం అమ్మవారికి వేకువజామున అభిషేకం జరిపించారు. సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తిని వేంచేపుగా ఆలయ పడికావలికి తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు అమ్మవారిని వివిధరకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి నంది వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల భజనలతో అమ్మవారి నంది వాహనసేవ కన్నుల పండువగా సాగింది. నడింపల్లి గ్రామస్థులు, మొండికాల్వకు చెందిన వి.నాగరాజ నాయుడు, చంద్రగిరికి చెందిన బురిగాల వంశస్థులు, బంగారుపాళ్యంకు చెందిన డి.ఎస్.సుబ్రమణ్యం నాయుడు దాతలుగా వ్యవహరించారు. దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ఆలయ ఈఓ కె.మమత దర్శన ఏర్పాట్లు గావించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకరణలో ఆరిమాని గంగమ్మ

శ్రీరంగరాజపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త:



మండలంలోని ఆరిమాకులపల్లి గ్రామంలో వెలసిన ఆరిమాని గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఆదివారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలం కరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఆదివారం అభిషేకం కార్యక్రమానికి ఉభయదారులుగా చెన్న చెల్లెమ్మ కుప్పానాయుడు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ అర్చకులు వెంకటాచలపతి, అప్పిస్వామి బృందం ప్రాతఃకాలార్చన, హారతి, అభిషేకం, హోమం, మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు బాబునాయుడు కుటుంబసభ్యులు, మెదివాడ జంగాలపల్లి, మర్రిపల్లి గ్రామస్తులు అన్నదాన కార్యక్రమానికి ఉభయదారులుగా వ్యవహరించారు. సాయంత్రం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ అలంకరణతో గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారి ఆలయానికి విద్యుద్దీకరణ దాతలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్‌నాయుడు, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు గంధమనేని రాజశేఖర్‌నాయుడులు అమ్మవారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు హిమచరపతిరెడ్డి, జలంధర్‌నాయుడు, వెంకటరమణ, సిద్ధయ్యశెట్టి, మునిరెడ్డి, హేమాద్రియాదవ్, స్థానికులు జగన్నాధనాయుడు, సుబ్రమణ్యంనాయుడు, చందు, దేవాలయ సిబ్బంది, తయ్యూరు పాయకట్టు 18 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీశైలపుత్రిదేవి అలంకరణలో శ్రీశ్రీశ్రీ కరకమాని గంగమ్మ



తిరుపతి, అక్టోబర్ 6 ప్రభాతవార్త: తిరుపతి నగరం చింతకాయల వీధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ కరకమాని గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఆదివారం అమ్మవారు శ్రీశైలపుత్రిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

# వీధివీధుల ఆడరో జనులా..!





## వాహనసేవలో ఆకట్టుకున్న కళాప్రదర్శనలు









ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: కలియుగంలో వేంకటేశ్వరునిగా తనను ఏ విధంగా శరణు జొచ్చిన భక్తులను అదే విధంగా కాపాడుతానని ఇచ్చిన మాటతో దేవుని కొలిచేందుకు ఎక్కడెక్కడి నుండో భక్తులు తరలివస్తుంటారు.తిరుమలలో జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాల్లో మూడవరోజు ఆదివారం ఉదయం సింహవాహన సేవలో ఆలయ నాలుగు మాఢవీధుల్లో భక్తితో సేవకులైన జనులు తమకు తోచినరీతిలో ఆడిపాడారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనలతో మల యప్పస్వామిని మురిపించి భక్తులనుఆకట్టుకున్నారు. అప్సరసలే ఆనాడు పాల సముద్రంలో శ్రీమహావిష్ణువును తమ నాట్యభంగిమలతో ప్రసన్నంచేసుకున్నారు. ఈ రీతిలో నేడు భక్తితో కలియుగంలో భక్తులు తమకు తోచిన కళాప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శిస్తున్నారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులవుతున్నారు.

## నేటి రాత్రి నుండి కొండకు ద్విచక్రవాహనాలు నో

తిరుమల,అక్టోబర్ 6ప్రభాతవార్తప్రతినిధి: దసరా సెలవులు...పెరటాసిమాసంతోబాటు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో రేపు రాత్రికి జరిగే గరుడసేవ సందర్భంగా నేటి రాత్రి 9గంటల నుండి బుధవారం ఉదయం 7గంటల వరకు కొండకు ద్విచక్రవాహనాలు నిలిపివేస్తున్నారు. గరుడసేవతో భక్తులు తిరుమలకు అశేషంగా చేరుకునే వీలుంది. ఘాట్‌లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా, ప్రమాదాలు జరగకుండా చూడటంతో బాటు భద్రతా పరంగా నేటి రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు తిరుమల-తిరుపతి మధ్య ద్విచక్రవాహనాలుపూర్తిగా రద్దుచేశారు. భక్తులకు తిరుపతిలో అన్ని సౌకర్యాలు ,వాహనాల పార్కింగ్ మరింతగా కల్పించారు. తిరుమల స్థానికులు,వ్యాపారులు, టిటిడి ఉద్యోగులు సహకరించాలని సివిఎస్ఓ శ్రీధర్, ఎస్పీ సుబ్బరాయుడు కోరారు. ఆదివారం మధ్యాహ్నం పోలీసుశిబిరంలో బందోబస్తు విధులకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో ఐజి శ్రీకాంత్, అనంతపురం రేంజి డిఐజి షిమోషి బాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుతో కలసి ఆయన సూచనలు చేశారు.

## బ్రహ్మోత్సవాల్లో నేడు



07.10.2024 "కల్పవృక్షవాహనం"
ఉదయం 8గంటలకు

గోవిందుని వార్షిక బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు సోమవారం ఉదయం శ్రీదేవిభూదేవి సమేతుడై శ్రీమలయప్పస్వామి కల్పవృక్షవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తారు.ప్రకృతికి శోభను సమకూర్చేది చెట్టు.



-"సర్వభూపాలవాహనం" రాత్రి 7గంటలకు

బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజురాత్రి శ్రీమలయప్పస్వామి సర్వభూపాలవాహ్నంపై భక్తులకు దర్శనమిస్తాడు. దేవాదిదేవుడు శ్రీహరి రాజాధిరాజు కావడంలో ఆశ్చర్యమేముంది.

## స్నపనంతో సేదదీరుతున్న ఉత్సవమూర్తులు



బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు ఆదివారం మధ్యాహ్నం ఏడుకొండలస్వామి ఉత్సవమూర్తులకు విశేష స్నపనతిరుమంజనం వేదోక్తంగా నిర్వహించారు. శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి కల్యాణోత్సవ మండపంలో అర్చకులు,జీయర్లు ఈ అభిషేకాదులు జరిపించారు. పలు రకాల ఫండ్లు, పుష్పాలు, కివీ,ఫైనాపిల్‌పండ్లతో మాలలు, కిరీటీలు చేసి అలంకరించారు.

## వాహనమోతదారులకు వస్త్రాల బహుకరణ



బ్రహ్మోత్సవాల వేళ స్వామివారి వాహనసేవలు మోసే మోతదారులకు తమిళనాడు సేలం మొక్కినేశ్వరి టెక్స్‌టైల్స్ అధినేత తంగదొరై అదనపు ఈఓ వెంకయ్యచౌదరి చేతుల మీదుగా వస్త్రాలు బహుకరించారు.

## ఏర్పాట్లుపై స్వయం పర్యవేక్షణ



తిరుమలలో మాఢవీధుల్లో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, ఎస్పీ సుబ్బరాయులు పర్యవేక్షణ

## సింహ వాహనంపై యోగ నరసింహుడు

### -ముత్యపు పందిరిలో మూడు నామాలవాడు



తిరుపతిరూరల్, అక్టోబర్ 06 ప్రభాతవార్త: తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వ రస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో మూడోరోజైన ఆదివారం ఉదయం స్వామి యోగ నరసింహుని అవతారంలో సింహ వాహనాన్ని అధిరోహించి భక్తులను ఆశ్వీర దించారు. స్వామివారి గర్భాలయంలోని మూలమూర్తికి ప్రతిరోజు ఉదయం సుప్ర భాతం, తోమాల, అర్చన, పంచాంగ శ్రవణం వంటి దైనందిన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వాహనమండపంలో ఉత్సవమూర్తిని యోగ నరసింహుని అవతారంలో ముస్తా బు చేసి సింహ వాహనంపై కొలువు దీర్చారు. త తర్వాత వేద పండితుల మం త్రాలు, భక్తుల గోవింద నామ స్మరణల మధ్యన సింహ వాహన సేవ ముందుకు సాగింది. సింహ వాహన సేవకు తిరుచానూరు, పాడిపేట, ముండ్లపూడి పంచాయతీల నుండి సారెను సమర్పించారు.

ముత్యపు పందిరిలో మూడు నామాల స్వామి

ఆదివారం రాత్రి శ్రీకల్యాణ వెంకన్న ముత్యపు వాహనంపై ఊరేగుతూ భక్తులకు ధర్శనమిచ్చారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ముత్యపు పందిరిలో కాళీయ మర్ధన చిన్ని కృష్ణుని అవతారంలో అనుగ్రహించారు. నవరత్నాలలో ముత్యం ఒకటి. ముత్యం చంద్రునికి ప్రతీక, ఆరోగ్య ప్రదాతగా కూడా చంద్రునన్ని కొలుస్తారు.

## శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు గొడుగుల వితరణ



తిరుపతి హెల్త్, అక్టోబర్ 6, ప్రభాతవార్త శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంకు తిరుపతి వాస్తవ్యులు వేల్లారు కుసుమవారి కు టుంబసభ్యులు రెండు గొడుగులు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.జయకుమార్‌కి, ఆలయఅర్చకులచే అందజేశారు. శ్రీ తాతయ్య గుంట గంగమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు కొరకు దేవస్థానంకు గొడుగులు వితరణ చేసినట్లు తెలిపారు.

## శ్రీ ద్రౌపదీదేవి అందరినీ చల్లగా దీవించమ్మా



పుత్తూరురూరల్, అక్టోబరు 6 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాలుగో రోజు ఆదివారం శ్రీ ద్రౌపదీదేవి అమ్మవారిని శ్రీ ధనలక్ష్మి అలంకరణ, నిమ్మకాయల అలంకరణతో సుందరంగా అలంకరించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై అమ్మవారికి మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు. కార్యక్రమంలో శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి దేవస్థానం, కోవిల్‌కార్ సాల్వాకం కిష్టప్ప మొదలై, గుడి పూజారి సి.మోహన్, ఉభయ దాతలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి యుటిఎఫ్ క్రీడా సంబరాలు

### - జిల్లా వాలీబాల్ జట్టుకు గోల్డ్ మెడల్



చిత్తూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త: గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి యుటిఎఫ్ క్రీడా సంబరాల్లో జిల్లా యుటిఎఫ్ నుండి ప్రాతినిధ్యం వహించిన వాలీబాల్ జట్టు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్‌మెడల్ సాధించింది. యుటిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడా సంబరాలు గుంటూరులో 4వ తేదీ నుండి మూడు రోజుల పాటు జరిగాయి. ఈ క్రీడా సంబరాల్లో 22 రకాల క్రీడాంశాలు నిర్వహించగా ఈ పోటీల్లో 26 జిల్లాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా యుటిఎఫ్ వాలీబాల్ జట్టు సభ్యులైన డి.బాలాజీ, సిరాజ్ అహ్మద్, వేణుగోపాల్, ఎ.బాలాజీ, లక్ష్మయ్య, అంజిబాబు, గురుప్రసాద్, పి.బాలాజీలు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లాకు గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే 200 మీటర్ల పరుగు పందెంలో జిల్లాకు చెందిన తీర్థం జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు జి.దేవేంద్ర గోల్డ్‌మెడల్ సాధించగా, 100 మీటర్ల పరుగు పందెంతో దేవేంద్ర సిల్వర్ మెడల్ సాధించారు. అలాగే వి.కోట మండలానికి చెందిన జి.గజేంద్ర షటిల్ బాడ్మింటన్‌లో కాంస్య పతకం సాధించారు. అలాగే జిల్లా యుటిఎఫ్ జట్టు క్రికెట్ పోటీల్లో క్వాటర్ ఫైనల్ వరకు పోరాడింది. అలాగే కొన్ని వ్యక్తిగత క్రీడాంశాల్లో జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొని పతకాలను సాధించారు. క్రీడా పోటీల్లో విజయం సాధించిన ఉపాధ్యాయ క్రీడాకారులకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కెఎస్ఎన్ ప్రసాద్, రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి జివి రమణలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ నాయకులు మణిగండన్, శశికుమార్, ఎంవి రమణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 68వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలు ప్రారంభం



తిరుపతి క్రీడ, అక్టోబర్ 6, ప్రభాతవార్త తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సారిగా తిరుపతికి విచ్చేసిన రవి నాయుడు ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 68వ రాష్ట్ర స్థాయి తైక్వాండో రాష్ట్ర పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, కార్యదర్శి ఆర్. శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఏ. రవి నాయుడుని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ వారికి అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల స్పోర్ట్స్ అథారిటీలను సందర్శించి వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, క్రీడాకారులకి కావాల్సిన క్రీడా పరికరాలను పర్యవేక్షించి క్రొత్త అకాడమీలు ఏర్పాటు చేయడానికి కావాల్సిన నిధులని, ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలకు కావాల్సిన నిధులను సమకూర్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లి వీటన్నిటినీ అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. అదే విధంగా తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థని ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. అలాగే తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ జిల్లాలని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డిఎస్‌డివో సయ్యద్ సాహెబ్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి బాబు, డిఈవో వి. శేఖర్, డిప్యూటీ డిఇఓ బాలాజీ, అవినాష్ వివిధ జిల్లాల కోచ్‌లు, పిఈటీలు, రెఫరీలు తదితరులు పాల్గొన్నారు.

# సంప్రదాయాలకు పెద్ద పీట : కట్టుబొట్టుపై స్పష్టత

## మంగళ,బుధవారాల్లో సిబ్బందికి సెలవులు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 6 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ సంస్కరణలతో పాటు సంప్రదాయాలు, సంస్కృతికి సంబంధించి పెద్ద పీట వేస్తున్నారు. ఓ వైపు సిబ్బంది డ్రెస్ కోడ్‌తో పాటు భక్తుల కట్టుబొట్టుపై కకూడా స్పష్టత ఇచ్చారు.ఇక ఆలయ సిబ్బందికి ఆదివారం ఉన్న వారంతపు సెలను కూడా మార్చారు. శుక్రవారం నుంచి మంగళవారం వరకు ఆలయంలో రద్దీ చోటు చేసుకుంటున్న దరిమిలా కొందరు సిబ్బందికి మంగళవారం మరి సగం మందికి బుధవారం సెలవు ప్రకటించారు. శని,ఆది,సోమవారాల్లో ఆలయ సిబ్బంది ఉదయం నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఇఓ ఉత్తర్వులు జారి చేసారు.ఇక హుండీల లెక్కింపు, ఏదేనీ విశేష దినాల్లో మంగళ,బుధవారాలు వచ్చినా సిబ్బంది అందుబాటులో ఉంటూ భక్తులకు సదుపాయాలు కల్పించాలని ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ సూచించారు.

**కట్టుబొట్టుపై స్పష్టత:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పని చేసే సిబ్బందికి డ్రెస్ కోడ్‌ను అమలు చేసిన ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ రాహుకేతుదోష నివారణ పూజలు,అంతరాలయ దర్శనం కోరుకొను భక్తులు ఆచరించాల్సి న కట్టుబొట్టుకు సంబంధించి విస్తృత ప్రచారం చేయాలని, భక్తులకు సంబంధించి సమగ్ర సమాచారం అందించాలని ఆదేశించారు.ఈ మేరకు ఇంజనీరింగ్ విభాగం యుద్ద ప్రాతిపదికపై సమాచార,సూచిక బోర్డులను




ఏర్పాటు చేయాలన్నారు.ప్రోటోకాల్,ఇతర భక్తులు స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం కోరుకుంటే తప్పని సరిగా 'సంప్రదాయ దుస్తులు అనగా మగవారు పంచె, కండువా, మహిళలు చీర,చుడీదార్ ధరించాలని ఆదేశించారు. ఎవరైనా ఉత్తర్వులను ఉల్లంఘిస్తే సూపరింటెండెంట్‌పై క్రమశిక్షణా చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఇక విభూది,కుంకుమ, చందనం,తిలకం ధరించుటకు వీలుగా అనేక ప్రాంతాల్లో నామధారణ చేయువారిని దేవస్థానం మహిళా సేవాదార్ల ద్వారా ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా కంచుగడప వద్ద ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.రాహుకేతుదోష నివారణ పూజలు ఉదయం 6 నుంచి సాయంత్రం 5వరకు నిర్వహించబడుతుందన్నారు.

## గణనాధుని సేవలో ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



కాణిపాకం,అక్టోబర్ 6 ప్రభాతవార్త: ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు కుటుంబ సమేతంగా ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ సూపరెండెంట్ శ్రీధర్‌బాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండి తులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, బాలాజినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజును దేవస్థానం అతిథి గృహంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మురళీమోహన్ రఘురామకృష్ణంరాజును శాలువాతో సత్కరించారు.